ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 29-08-2025　　　　　　　　　　సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. శారీరక, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే క్రీడలు సమైక్యత, సౌజన్యం, సామరస్యాలు వెల్లివిరియడానికి దోహదపడతాయని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
2. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో మన దేశ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి - జిడిపి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయనుంది.
3. భారత అంతరిక్ష ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఇస్రో యువ ఆవిష్కర్తలతో చేతులు కలుపుతుందని ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త జి.సతీష్ కుమార్ అన్నారు.
4. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఉత్తర, కోస్తా ఆంధ్రల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.

స్పోర్ట్స్ డే

శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని, క్రీడల వల్ల సమైక్యత, సౌజన్యం, సామరస్యం వెల్లివిరుస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ధ్యాన్ చంద్ నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి తరతరాలకు చైతన్యం కల్గిస్తుందని నరేంద్ర మోది పేర్కొన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నివాళులర్పించారు. జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకొని క్రీడాకారులకు, క్రీడాభిమానులకు ఈరోజు హైదరాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలోకి ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.

డెస్క్

REV. EVE AMIT SHAH-BRAHMAPUTRA WING

అస్సాం సామ్యవాద నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ముఖ్యమంత్రి గోలాట్ బోర్బోరా శతజయంతి వార్షికోత్సవాలు ఈరోజు గౌహతిలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ... బోర్బోరా గొప్ప నేతని, కాంగ్రేసేతర మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని కొనియాడారు. అంతకుముందు హోంమంత్రి రాజ్ భవన్ లో కొత్తగా నిర్మించిన బ్రహ్మపుత్ర వింగ్ కు ప్రారంభోత్సవం చేశారు. గోలాఘాట్ లో జాతీయ సైబర్ ఫోరెన్సిక్ ప్రయోగశాలకు దృశ్యమాధ్యమం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. సాయుధ బలగాలకు చెందిన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దాదాపు 20 వేల మంది బిజెపి, ఎన్.డి.ఏ మిత్రపక్షాల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.

INDIA-GDP

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో మన దేశ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి - జిడిపి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయనుంది. ఇది మూడు త్రైమాసికాల కంటే అధికం కాగా, గత ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికం స్థూలదేశీయోత్పత్తి 7.4 వృద్ధిని నమోదు చేసింది. ఇదే కాలంలో నామమాత్ర జిడిపి 8.8 శాతం వృద్ధి రేటును సాధించిందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

SPACE FESTIVAL-TAMILNADU

భారత అంతరిక్ష ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఇస్రో యువ ఆవిష్కర్తలతో చేతులు కలుపుతోంది. ఈ సందర్భంగా ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త జి.సతీష్ కుమార్ మాట్లాడుతూ... ఈ వేదికను యువతకు ప్రత్యేకించామని, వీరు భవిష్యత్తులో భారత అంతరిక్ష రంగ రూపకల్పనకు సాంకేతిక పరిజ్ఞానాలు అభివృద్ధి చేస్తారని చెప్పారు. చెన్నైలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో మాజీ వింగ్ కమాండర్ జయధారే పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలని స్ఫూర్తినిచ్చారు. ఇందుకోసం ఎన్.సిసి క్యాడెట్ నుంచి భారత వైమానిక దళానికి తమ ప్రయాణాన్ని సాగించాలని కోరారు.

ANDHRA PRADESH-RAINS AND FLOOD

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఉత్తర, కోస్తా ఆంధ్రల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, ఏఎస్ఆర్, ఎన్.టి.ఆర్ జిల్లాల్లో రోడ్లు తెగిపోయాయి. వేలాది ఎకరాల పంటలు నీటమునిగాయి. వందల కొద్దీ గ్రామాలు జలదిగ్బంధంలో వున్నాయి. ఈరోజు కోస్తా జిల్లాలు, ఉత్తర కోస్తా జిల్లాలు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది.

DAMAGE

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులను తక్షణ మరమ్మత్తులు చేపట్టేందుకు 374 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అంచనా వేసింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ఈరోజు అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్రంలోని 12 వందల 91 రోడ్లు, కల్వర్టులు, ఇతర ఆస్తులు దెబ్బతిన్నాయని అధికారులు – మంత్రికి తెలియజేశారు. తాత్కాలిక పనుల కోసం 22 కోట్ల 71 లక్షల రూపాయలు అవసరమవుతాయని, అదేవిధంగా సంపూర్ణ మరమ్మత్తు పనులకు 352 కోట్ల రూపాయలు ఖర్చు కావచ్చని అధికారులు వివరించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రంలోని 22 గ్రామాలకు రోడ్డు అనుసంధానం పూర్తిగా తెగిపోయింది. ఆయా గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన అనుసంధానాన్ని పునరుద్ధరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ దిశగా తక్షణ మరమ్మత్తులకు 53 కోట్ల 76 లక్షలు, శాశ్వత మరమ్మత్తు పనులకు 11 వందల 57 పాయింట్ 46 కోట్ల రూపాయలు అవసరం కాగలవని రోడ్లు, భవనాల శాఖ అంచనా వేస్తోంది. మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలకు చెందిన సీనియర్ అధికారులు, డివిజనల్ ఇంజనీర్లతో - రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లోని NH-44 జాతీయ రహదారి వద్ద వరద నీటి వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. రవాణా సౌకర్యాన్ని

శీఘ్రగతిన పునరుద్ధరించాలని, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను ఆదేశించారు.

PN

స్టాక్స్

బొంబాయి స్టాక్స్ ఎక్స్చేంజ్ సూచి సెన్సెక్స్ ఈరోజు లావాదేవీల్లో 270 పాయింట్లు కోల్పోయి, 79 వేల 809 వద్ద ముగియగా, జాతీయ స్టాక్ ఎక్స్చేంజ్ సూచి నిఫ్టీ 74 పాయింట్లు నష్టపోయి, 24 వేల 426 వద్ద నిలిచింది. కాగా, బొంబాయి స్టాక్ ఎక్స్చేంజ్ ప్రతికూల ప్రభావానికి గురి కాగా, మిడ్ క్యాప్ సూచి పాయింట్ 4 శాతం పతనమైంది.

BWF BADMINTON

ప్యారిస్ లో జరుగుతున్న BWF ప్రపంచ చాంపియన్ సిప్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కు భారత మేటి బ్యాట్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు చేరుకున్నారు. ఆడిడాస్ ఎరేనాలో జరిగే మ్యాచ్ లో ఇండోనేషియా క్రీడాకారిణి పుత్రి కుసుమ వర్ధానితో ఆమె తలపడతారు. అంతుకుముందు పి.వి.సింధు - ధ్రువ్ కపిల తనీషా క్రాష్టో 16వ రౌండ్ లో తమ సత్తా చాటి విజేతలుగా నిలబడ్డారు. కాగా ఈ రాత్రి జరిగే పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ లో సాత్విక్ సాయి రాజ్ – చిరాగ్ శెట్టి జంట మలేషియాకు చెందిన ఆరోన్ చియా, సోహ్వూ ఇక్ జంటతో తలపడతారు.

**BIHAR ECI NOTICE**

బీహార్ లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా ఎన్నికల కమిషన్ 3 లక్షల మంది పౌరసత్వానికి సంబంధించి నోటీసులు జారీ చేసింది. స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా వీరు అవసరమైన పత్రాలను సమర్పించలేదని తెలిసింది. వీరి పౌరసత్వానికి సంబంధించి జరిపిన దర్యాప్తులో అనేకులు బంగ్లాదేశ్ లేదా నేపాల్ కు చెందినవారు అయి ఉండవచ్చునని వెల్లడైంది.

శాసనసభ సమావేశాలు

తెలంగాణ రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభమవుతున్నాయి. ఉదయం పది గంటల 30 నిమిషాలకు ఇరు సభలు సమావేశం కావాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదేశించారు. ఈ సమావేశాలు ఎన్ని రోజులు కొనసాగుతాయనే అంశాన్ని సభా వ్యవహారాల సంఘం రేపు నిర్ణయిస్తుంది. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు సమీక్షా నివేదికను ఈ సమావేశాల్లోనే సభ ముందుకు తీసుకువచ్చే అవకాశం వుంది. అలాగే రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై సభలో చర్చ జరిగే అవకాశం వుంది. సమావేశాల నేపథ్యంలో శాసనసభ పరిసరాల్లో పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఎమ్.ఎస్.ఎల్ / డెస్క్

IMMERSIONS

సెప్టెంబర్ 5న గణేష్ విగ్రహాల నిమజ్జనకు సంబంధించి హైదరాబాద్ నగర పోలీసులు సమగ్రమైన భద్రత, రవాణా తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. హుస్సేన్ సాగర్, మీరాలం ట్యాంక్, రాజన్న బావి, ఎన్.టి.ఆర్ స్టేడియం వంటి కీలక ప్రాంతాల్లో పోలీసులు ఇప్పటికే తొమ్మిది కేన్లను సిద్ధం చేయగా, 5వ తేదీ నాటికి వీటి సంఖ్య 40కి చేరుకుంటుంది. సుప్రసిద్ధ ఖైరతాబాద్ గణేషుని విగ్రహం ఎంతో ప్రజాభిమానం పొందిన నేపథ్యంలో విగ్రహ నిమజ్జనం సందర్భంలో ఎటువంటి తొక్కిసలాట జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

డెస్క్

REV. EVE AMIT SHAH-BRAHMAPUTRA WING

Union Home Minister Amit Shah today hailed Golap Borbora as a visionary socialist leader, freedom fighter and chief Minister of Assam, while launching his year-long birth centenary celebrations at Guwahati. Describing Borbora as Assam's first non-Congress Chief Minister who worked for the welfare of the masses, Mr. Shah lauded his brief yet impactful tenure that saw the establishment of several key institutions. A book on Borbora's life was also unveiled at the event. Earlier in the day, The Home Minister inaugurated the new Brahmaputra wing of the Raj Bhavan and virtually launched the National Cyber Forensic Laboratory in Golaghat, aimed at enhancing cyber security across the Northeast. He also laid foundation stones for multiple Armed Forces development projects and addressed a Panchayat Sanmilan attended by around 20,000

representatives from the BJP and other NDA allies. Highlighting the Centre’s focus on a forensic-based justice system, Mr. Shah emphasized the importance of cyber security in safeguarding citizens’ earnings and national interests. He also noted that three new laws have replaced colonial-era codes to modernize and humanize India’s criminal justice system.

INDIA-GDP

India's real Gross Domestic Product (GDP) is estimated to grow by 7.8 per cent in April to June quarter of financial year 2025-26, at a five-quarter high. In the fourth quarter of the last financial year, the GDP had grown by 7.4 per cent, whereas the same stood at 6.5 per cent in the first quarter of previous fiscal year. According to the Quarterly Estimates of GDP for first Quarter of current fiscal released by the Ministry of Statistics and Programme Implementation today, Nominal GDP has witnessed a growth rate of 8.8 per cent in during the same period. Agriculture and allied sectors have seen Real Gross Value Added (GVA) growth rate of 3.7 per cent, as compared to the growth rate of 1.5 per cent registered in Q1 of last financial year.

In the first quarter of FY26, among Secondary Sectors, Manufacturing is estimated to grow at 7.7 per cent and Construction at 7.6 per cent. Government Final Consumption Expenditure bounced back, registering staggering 9.7 per cent growth rate in Nominal terms, over the growth rate of four per cent in Q1 of FY 2024-25. Gross Fixed Capital Formation has recorded 7.8 per cent growth on an annual basis. Real Private Final Consumption Expenditure has reported 7.0 per cent growth, lower as compared to the 8.3 per cent growth rate in the corresponding period of previous financial year.

SPACE FESTIVAL-TAMILNADU

The Indian Space Research Organisation will work together with students innovative youth to realise and achieve the dream in space related activities. G.Sathish Kumar, Senior Scientist of ISRO said that ISRO has created a platform for the students to discover and invent technologies which would fuel the Country to achieve an indomitable place in Space History. Addressing a meeting at Chennai today, he said that the Government has been keen in promoting young talents and also providing opportunities in ISRO to exhibit their skills and talents. Addressing the students and the innovators, former Wing Commander Jaya Tare, CEO of Newrizon Space, she said that as a student of Kendriya Vidyalaya, she was ably trained in NCC and later joined in the Indian Air Force which gave a scope for dreaming about Space. She encouraged the students to realise their dreams and move forward. Ms.Aastha Jhalam, Analogue Astronaut and Space Architect said that to make India a Vikshit Bharat, students need to identify their talents and sharpen their skills to achieve. Speaking at the event, Hugues Boiteau, Attache de Cooperation Scientifique ET Universitaire à Chennai, said that India and France have shared a long history of aero cooperation in scientific activities and both the Countries will be celebrating the year of Innovation next year. He said that when students join the Space community and share their dreams they would certainly achieve more than one can dream of. The event was in coordination with the Office of the Principal Scientific Adviser, Government of India, Hexaware and Space Kidz

India. Students from 22 States participated in various competitions were honoured alongwith women achievers in various fields.

ANDHRA PRADESH-RAINS AND FLOOD

Under the influence of low-pressure in Bay of Bengal adjoining north coastal Andhra Pradesh, incessant rains wreaked havoc in Srikakulam, ASR and NTR districts damaging the roads, and inundating crops in thousands of acres, while over a hundred villages were engulfed by flood waters. The India Meteorological Department has forecast moderate to heavy rain for several coastal and north Andhra districts on Friday.

**DAMAGE:** The Panchayat Raj and Rural Development department has estimated 374 crore rupees expenditure to take up repairs immediately to the damaged roads and culverts in the monsoon fury the State witnessed. In a teleconference held with the officials today. The officials informed Panchayat Raj Minister Danasari Anasuya that as many as 1291 instances of roads, culverts and other structures were damaged across the State. According to the Officials, an amount of 22.71 crore rupees is required for temporary repairs while permanent repairs would cost 352 crore rupees. Due to rains, road network connecting 22 villages was completely damaged. The minister directed officials to restore road connectivity to villages on war footing basis. Residents living in dilapidated houses and occupants in old structures be immediately shifted to safe places, she instructed the officials. The Roads and Buildings (R&B) Department has estimated an 53.76 crore rupees expenditure to take up temporary repairs and 1,157.46 crore rupees for permanent reconstruction of damaged road infrastructure. According to officials, the rains have caused a severe toll on road network across the State. Engineers across 37 divisions identified 794 vulnerable points with damage to 1,039 km of road stretches. R&B Minister Komatireddy Venkat Reddy held a teleconference today with senior officials and divisional engineers after widespread damage was reported from Medak, Sangareddy, Kamareddy, Rajanna-Sircilla and Nirmal districts.A major disruption was reported on NH-44 near Kamareddy and Nirmal, where floodwaters hampered traffic flow. The Minister directed that clearance measures be expedited and traffic restored at the earliest.

STOCKS CLOSE

Benchmark domestic equity indices ended moderately down on the last business day of the week.The Sensex lost 270 points, to close at 79 thousand 809. Similarly, Nifty dipped 74 points, to settle at 24 thousand 426. The broader market indices at the Bombay Stock Exchange ended on a negative note. The Mid-Cap index declined over 0.4 per cent, and the Small-Cap index fell nearly 0.3 per cent.

EVE BWF BADMINTON

In BWF World Championships 2025, women's singles quarterfinal match is underway between India's badminton star PV Sindhu and Indonesia's Putri Kusuma Wardani at Adidas Arena in Paris. Later tonight, Satwiksairaj Rankireddy-Chirag Shetty will face second seeds Aaron Chia and Soh Wooi Yik of Malaysia in the men's doubles quarterfinals.

**IMMERSIONS:** As preparations intensify for Ganesh idol immersions on 5TH of next month the Hyderabad City Police have announced comprehensive security and logistical arrangements across the city. Nine cranes have been put in place at key immersion points, including the Hussainsagar, Mir Alam tank, Rajanna Bavi, and NTR Stadium, with plans to increase the number to 40 by the final day. The Khairatabad Ganesh is expected to attract large crowds, prompting authorities to tighten surveillance and prevent stampedes.